ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 17 డిసెంబరు, 2024 | పేజీలు : 3

# జనవరి 19న మాదిగ మహాగర్జన



**ప్రజాపక్షం/అనంతగిరి:** జనవరి 19న జరిగే మాదిగల మహాగర్జనను విజయవంతం చేయాలని దక్షణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతబాబుమాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈనెల 13 నుండి నిర్వహిస్తున్న బైకు ర్యాలీలో భాగంగా నాల్గవరోజు అనంతగిరి మండలానికి చేరుకుందన్నారు. ఈ సందర్భంగా అనంతగిరి మండల అధ్యక్షులు కొత్తపల్లి శ్రీను బైకు ర్యాలీకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మాదిగ కార్మికులకు ఉపాధి కల్పించాలని, పేరుకుపోయిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నాగేశ్వర రావు, బొల్లేపల్లి స్వామి, కొండ్రు అనిల్‌కుమార్, పున్నా రావు, నరహరి, కాశీ, చింతరాము, మహేష్ పాల్గొన్నారు.

# పర్యాటక కేంద్రంగా దేవరకొండ ఖిల్లా

## శాసన సభలో ఎంఎల్ఎ బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ :** దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేయాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం తిరిగి ప్రారంభమైన తెలంగాణ శాసన సభ సమావేశాలలో బాలునాయక్ మాట్లాడుతూ 13వ శతాబ్దంలో అత్యంత సుందరంగా, శతృ దుర్భేధ్యంగా నిర్మించిన రేచర్ల పద్మనాయకులు పాలించిన దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. దేవరకొండ ఖిల్లా పర్యటక కేంద్రంగా అభివృద్ధి కావడం వల్ల నాగార్జునసాగర్, శ్రీశైలం వెళ్ళే యాత్రికులకు గొప్ప సందర్శన కేంద్రంగా ఈఖిల్లా ఉంటుందని సూచించారు. దేవరకొండ ప్రాంతం యాత్ర స్థలంగా మాత్రమే కాకుండా అనాదిగా తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటే అనేక అంశాలు, కవులు, సాహిత్యం, కళలు, చరిత్ర మొదలైన అంశాల అధ్యయానానికి కేంద్రంగా ఉంటుందని తెలిపారు. దేవరకొండ ఖిల్లా ఏడు కొండల సమూహంగా ఉండి, కొండపై అనేక దేవాలయాలు దేవతలు కొలువై ఉండడం మూలంగా నాడు దేవతల కొండగా దేవరకొండ ఉండేదని క్రమంగా దేవర కొండ గా మార్పు చెందిందని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దేవరకొండ ఖిల్లా దుర్గం ప్రధాన ద్వారం ముఖ చిత్రంపై ఉన్నటువంటి పూర్ణకుంభం రాష్ట్ర చిహ్నంలో భాగమైందని బాలునాయక్ అన్నారు. నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్‌లో పూర్తిగా దేవరకొండ నియోజకవర్గం ఉంటుందని నేరేడుగొమ్ము మండలం వైజాగ్ కాలనీ సాగర్‌బ్యాక్ వాటర్‌లో ఉండడంతో వారంతం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాల నుండి రోజుకు 10వేల మంది దాకా పర్యాటకులు వచ్చి బ్యాక్ వాటర్, కొండల అందాలను తిలకించి సేద తీరుతున్నారని అన్నారు. పక్కనే ఉన్న గాజుబెడం గుహలు, చందంపేట మండలం దేవరచర్లలో పూరాతన శివాలయంలో కొలువైన పరమ శివునిపై 365 రోజులు వర్షం పడుతుందని, ఏకాదశి, శివరాత్రి పర్వదినాన వేలాది మంది భక్తులు దర్శనం కోసం వస్తారని తెలిపారు. పర్యాటక రంగానికి కావాల్సిన అన్ని సదుపాయాలున్న దేవర కొండ నియోజకవర్గం, దేవరకొండ ఖిల్లాను పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం ఎంపిక చేయాలని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ ప్రభుత్వాన్ని కోరారు. పర్యాటక రంగంగా అభివృద్ధి చేయడం మూలంగా రాష్ట్ర సంపదతో పాటు పర్యాటకులకు మంచి వాతావరణం, ఆహ్లాదం పంచిన ప్రభుత్వంగా నిలుస్తుందని బాలునాయక్ తెలిపారు.

# జిల్లాలో క్రీడాకారులకు అత్యంత ప్రాధాన్యం

## ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి సిఎం కప్ 2024 పోటీలు



**ప్రజాపక్షం/యాదాద్రి :** విద్యకి ప్రాధాన్యత ఇస్తూనే విద్యార్థుల మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సీఎం కప్ 2024 పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం సీఎం కప్ జెండాని ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసి సీఎం కప్ 2024 జిల్లా స్థాయి పోటిల్లో భాగంగా సోమవారం తెలంగాణ సోషల్ వెల్ఫేర్ స్కూల్ (సిఓఈ) స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్, డీసీపీ రాజేష్ చంద్ర, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ సీఈఓ శోభ రాణి, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీతో కలిసి ముఖ్య అతిధిగా హాజరై పోటీలను ప్రారంభించారు. కలెక్టర్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో క్రీడకారులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి కావలిసిన మౌలిక వసతులను కల్పిస్తూ స్టేడియంను వివిధ క్రీడలకు అనుగుణంగా తీర్చిద్దిద్దామన్నారు. విద్యార్థిని, విద్యార్థులు, యువకులు 1100 మందికి పైగా పాల్గొన్నారు. డిసిపి రాజేశ్ చంద్ర మాట్లాడుతూ క్రీడలో గెలుపు ఓటమిలు సహజం ఓడినా వాళ్లు కుంగి పోకుండా గెలుపు కై ముందుకు సాగాలన్నారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చేస్తి మాట్లాడుతూ క్రీడాల వల్ల దేహదారుడ్యం, క్రమశిక్షణ ఏర్పడుతుంది. అంతే కాకుండా విద్యార్థులు ఆడుదాం క్రీడాలు ఆడుదాం అనే నినాదంతో ముందుకు సాగాలి అని కోరారు. కబడ్డీ( మహిళలు), వాలీబాల్ (బాలురు), బాస్కెట్‌బాల్(మెన్), హ్యాండ్బాల్(బాలికలు) సాంస్కృతిక కళకారులు విద్యార్థిని, విద్యార్థులు, గురించి ఉదేశిస్తూ క్రీడాల ద్వార మానసిక ఉల్లాసంతో పాటు, దేహదారుద్యం, మేదా శక్తి, ఏకగ్రత్త ఏర్పడుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ‘గ్రీవెన్స్‌డే’తో బాధితుల సమస్యలు పరిష్కారానికి చర్యలు : ఎస్‌పి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సొమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్‌స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరో సా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలన్నారు. బాధితుల ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని చిన్నరావుల పల్లి గ్రామంలో కొమిరే శ్రీకాంత్ గురు స్వామి తన 18వ మహా పడిపూజ గురుస్వాములు ఆంజనేయులు గురుస్వామి ఆధ్వర్యంలో కన్నె స్వాములు, కత్తి స్వాములు, గంట స్వాములు, గురు స్వాముల కరతాల ధ్వనుల మధ్య స్వామియే శరణము స్వామియే శరణమంటూ భక్తిశ్రద్ధలతో 18వ పడిపూజ మారుమోగింది. ఈ పూజా కార్యక్రమంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి పా ల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా గురు స్వామి కొమిరె శ్రీకాంత్ గురు స్వామి శేఖర్ రెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎరుకల సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పొట్టోళ్ళ శామ్ గౌడ్, సింగల్ విండో వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, మాజీ రైతు సంఘం కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# సుబ్బరామయ్య సేవలు చిరస్మరణీయం



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మాజీ సర్పంచ్ చిట్టబత్తిని సుబ్బరామయ్య సేవలు చిరస్మరణీయమని మాజీ ఎంఎల్ఎ వేనేపల్లి చందర్ రావు అన్నారు. సోమవారం సుబ్బరామయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రాజీవ్‌చౌక్ చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహనికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ ఎర్నేనిబాబు, కుటుంబ సభ్యులు వరప్రసాద్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మోటకొండూరు:** మోటకొండూరు మండలంలోని తేర్యాలకు చెందిన దొంతిరి నర్సింహారెడ్డి కుమారుడు దొంతిరి కార్తిక్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా హైదరాబాద్ కొంపల్లిలోని స్వగృహంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కార్తీక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ ఎప్పడో?

**ప్రజాపక్షం/చింతలపాలెం:** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిల పదవికాలం ముగిసి దాదాపు సంవత్సరం కావోస్తున్నా ఇప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడంలేదని, గ్రామాల్లో పాలకులు లేక గ్రామాలాభివృద్ధి కుంటుపడుతుందని బిజేపి మండల పార్టీ అధ్యక్షులు కాటేబోయిన లింగరాజుయాదవ్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వడానికి సిద్దంగా ఉన్నప్పటికీ ఎందుకు నిర్వహించడంలేదన్నారు.

# పల్లె చుక్కయ్యకు పరామర్శ

**ప్రజాపక్షం/అనంతగిరి:** వెంకట్రాపురం గ్రామశాఖ అధ్యక్షులు పల్లె చుక్కయ్య ఇటీవల మద్య కాలంలో కాలుకు దెబ్బ తగలడంతో అనంతగిరి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి సోమవారం పరామర్శించి, ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ ఎంఎల్ఎ పద్మావతిరెడ్డి సహకారంతో చుక్కయ్యను ఆర్థికపరంగా ఆదుకునేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ వేదాంతరావు, వెంకన్న, ఖానాపురం గ్రామశాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య తదితరులు పాల్గొన్నారు.






## వ్యాసరచన పోటీలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(బాలుర)లో సోమవారం ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సౌర విద్యుత్ వినియోగంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంధన వనరుల శాఖ నల్లగొండ జిల్లా మేనేజర్ మద్రు పాండురంగారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సౌరశక్తిని వినియోగించుకోవాలని, ఇంధన వనరులను ప్రజలు పొదుపుగా వినియోగించుకోవాలన్నారు. వ్యాసరచన పోటీల్లో వి శృతి, ఎస్‌కె సన, లక్ష్మీ సాయిలు విజేతలుగా నిలిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు బి సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పదవి ఇవ్వాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** వచ్చే నెలలో జరగబోయే మంత్రి వర్గ విస్తరణలో గిరిజనుల ముద్దు బిడ్డ దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలని కొండమల్లేపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మూడావత్ మంగ్యానాయక్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారిని అన్ని వేళలా ఆదుకుంటూ, వెనుకబడిన దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎంఎల్‌ఎ బాలునాయక్ సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించాలని అన్నారు. బాలు నాయక్‌కు మంత్రి పదవి వస్తే గిరిజనుల అభివృద్ధితో పాటు, దేవరకొండ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## సన్మానం



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు, పారిశ్రామికవేత్త ఎలిమినేటి జంగారెడ్డి కార్యాలయాన్ని సందర్శించారు. ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా ఉండి ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ చేరేలా కృషిచేసే జర్నలిస్టులను ఆయన అభినందించి శాలువాతో సన్మానించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డెస్క్ బెంచీలు అందజేత

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని ప్యారవరం గ్రామంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు చిమ్ముల నరసింహారెడ్డి 20వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యుల సహకారంతో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులు, టై బెల్ట్ షూస్‌లను అందజేశారు. గ్రామస్తుల సహకారంతో 24 డెస్క్ బెంచీలను డీఈవో సత్యనారాయణ చేతుల మీదుగా పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రోజా రాణి, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.



## రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా గరిడేపల్లి మండలంలోని కల్వపల్లిలో జరిగిన పార్టీ ముఖ్యుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం 10 ఏళ్ళపాటు ఇంటి నిర్మాణాలు చేపట్టనందున అనేక మంది ప్రజలు ఇబ్బందులకు గురవుతన్నారని తెలిపారు. ఇండ్లులేక నిరాశ్రయులుగా ఉన్న వారికి మొదటి ప్రాధాన్యతలో ఇందిరమ్మ



ఇండ్లను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామకార్యదర్శి చేవ వెంకన్న,సాగి సరోజనమ్మ,చెవ్వా సైదులు,పొర్ల లక్ష్మయ్య,జాల రామయ్య,యల్లావుల రామయ్య పాల్గొన్నారు.

## యజ్ఞం కోసం రహదారి దిగ్బంధం



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో గ్రామ పంచాయతీకి చెందిన గ్రామ కంఠం భూమి ఐనా కూరగాయల అంగడి స్థలంలో హనుమాన్ యజ్ఞం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ స్థానిక బస్టాండ్ ఆవరణలో నార్కెట్ పల్లి పుర ప్రముఖులు, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాల ధారణ స్వాములు మధ్యాహ్న బిక్షను రోడ్డుపై నే చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి సంఘీభావం ప్రకటిస్తూ స్వాములతో పాటు రాస్తారోకో లో పాల్గొని మాట్లాడుతూ అందరికీ చెందిన భూమిలో ఏ కార్యక్రమాలు నిర్వహించకుండా గత కొన్ని సంవత్సరాలుగా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మంగళవారం కూడా స్థానికుల సహకారంతో బంద్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, రాజకీయ నాయకులు, అయ్యప్ప స్వాములు, ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## జిపి కార్మికుల చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

**ప్రజాపక్షం/గుండాల:** గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు నేడు నిర్వహించే ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం జిపి కార్మికుల ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయంలో సినియర్ అసిస్టెంట్ దేవేందర్‌కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిపి కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల పరశురాములు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులను వెట్టిచాకిరి నుండి విముక్తి కల్పించి, కనీస వేతనం అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ



నేడు తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వినతి ఇచ్చిన వారిలో బూడిద రాములు, రామచంద్రు, మల్లయ్య, గిరిబాబు, ఇందిరానర్సింహా, ఎల్లయ్య, న రసింహా తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ధనుర్మాసోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. హుజూర్‌నగర్‌లో వేంచేసిన శ్రీవేణుగోపాల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో సోమవారం గోపూజతోధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. గోమాతకు పూజలు జరిపి ముమ్మారు దేవాలయ ప్రదక్షిణ గావించారు. విశ్వక్సేనారాధన,వాసుదేవ పుణ్యహావాచనం,కంకణధారణ,అఖండ దీప ప్రజ్వలన వైదిక క్రతువులను అర్చకులు నిర్వహించారు. సకల దేవతలకు నిలయమైన గోపూజతో ఉత్సవాలు ప్రారంభించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. గోదాఅమ్మ వారిని,వేణుగోపాలస్వామి వారిని పట్టువస్త్రాలతో, పూలు,తులసి మాలలతో అందంగా అలంకరించారు. ధనుర్మాసోత్సవాల సందర్భంగా దేవాలయాన్ని రంగులతో, విధ్యుత్‌దీపాలతో,మామిడి తోరణాలతో అలంకరింపజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండా రెడ్డి,అర్చకులు మురళీకృష్ణమాచార్యులు,స్థానాచార్యులు రామకృష్ణమాచార్యులు,జగన్నాధాచార్యులు, మోహనాచార్యులు,కోట సూర్యప్రకాశ్‌రావు,గుండా రమేష్,నందయ్య,పొనుగుపాటి అశోక్,రామిశెట్టి రాము,కంచర్ల అరవింద్ రెడ్డి,వంకాయల పద్మ,వెన్న పద్మ,భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని హౌసింగ్ బోర్డులో గల శ్రీ వెంకటేశ్వర ఆలయం, రెడ్డికాలనీ లోని కోదండ రామాలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. హౌసింగ్‌బోర్డు వెంకటేశ్వర దేవాలయంలో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు సూదిని వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చెన్నూరు వేణుగోపాల్‌రావు, గోదాటి నాగలక్ష్మి , ప్రధాన కార్యదర్శి కన్నెగుండ్ల రంగయ్య, అర్చకులు రాఘవాచార్యులు, పి.శ్రీనివాస్, తీగల రమాదేవి, సత్యం, శ్రీనివాస్, గార్లపాటి శ్రీరాంరెడ్డి, రోశమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## మహాలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎంఎల్‌ఎ



**ప్రజాపక్షం/చందంపేట:** చందంపేట మండల పరిధిలోని కంబాలపల్లి గ్రామంలో నిర్వహించిన మహా లక్ష్మమ్మ అమ్మవారి జాతర ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరై, మహాలక్ష్మమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ ఎంఎల్‌ఎ నేనావత్ బాలునాయక్. ఈసందర్భంగా ఎంఎల్‌ఎ బాలునాయక్‌కు ఆలయ కమిటి సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, మునిసిపల్ చైర్మన్ ఆలంపల్ల నర్సింహా, మాజీ ఎంపిపిలు పార్వ తి, సర్వయ్య, జాన్ యాదవ్, దేవేందర్, రమాదేవిగోవింద్, బధ్య, సిరాజ్‌ఖాన్, వెంకటేశ్వర్లు, హరికృష్ణ పాల్గొన్నారు.

## విద్యార్థులకు రక్త పరీక్ష




**ప్రజాపక్షం/నందికొండ:** నందికొండ మున్సిపాలి పరిధిలోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో రాష్ట్రీయ బాల స్వస్థ బృందం ఆర్‌బిఎస్‌కే మొబైల్ టీమ్ సోమవారం పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామానుజం సమక్షంలో డాక్టర్ రజిత , విద్యార్థులకు హిమో గ్లోబిన్ శాతం, ఆరోగ్య పరమైన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వెంకన్న డాక్టర్ రజిత మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో చురుకుగా వుంటారని అన్నారు. విద్యార్థులు పోషకాలతో కూడిన బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలని తెలిపారు. హిమో గ్లోబిన్ శాతము తక్కువ ఉన్న విద్యార్థుకు ఐరన్,పోలిక్ యాసిడ్ మందులు అందజేశారు. పాఠశాల ఫార్మసిస్ట్ ఎం సునీత, స్టాఫ్ నర్స్ జె.లలిత ,హెచ్ ఎస్ రజని ఉపాధ్యాయులు బుచ్చిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు





**ప్రజాపక్షం/తిరుమలగిరి:** మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు దుపటి రవీందర్ గౌడ్, భాస్కర్, సరోత్తంరెడ్డి, యాకుబ్ నాయక్, దేవ నాయక్, రవి నాయక్, దయా యాదవ్, సందీప్ పాల్గొన్నారు.

**నూతనకల్:** తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిశోర్ కుమార్ పుట్టిన రోజు వేడుకలను మండల పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. బిఆర్‌ఎస్ నాయకులు చూడి లింగారెడ్డి, వెంకన్న, మూరగుండ్ల సైదులు, వీరు యాదవ్, యాదగిరి, సంపత్, మహేష్ పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/మునగాల:** తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల, జెఎసి ఆధ్వర్యంలో నేడు జరిగే చలో హైద్రాబాద్ కార్యక్రమానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సోమవారం ఎంపిడివో రమేష్ దిన్‌దయాల్‌కు సిఐటియు జిల్లా నాయకులు బచ్చలకూర స్వరాజ్యం, గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ యూనియన్ మండల కార్యదర్శి నాగార్జునలు కలిసి వినతిపత్రం అందజేశారు. స్వరాజ్యం మాట్లాడుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేసి, వేతనాలు పెంచాలని, జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాలను రద్దు చేయాలని, కేటాగిరిల వారిగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.




## జిల్లా స్థాయి సిఎం కప్ పోటీలకు ఆదిత్య పాఠశాల విద్యార్థుల ఎంపిక

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఈనెల 12, 13 తేదీల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీల్లో తమ విద్యార్థులు సత్తా చాటి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ మారుతి అమరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు మెడల్స్ అందించి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధనుర్మాస ఉత్సవాలు



**ప్రజాపక్షం/సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని ప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం నుండి ధనుర్మాస వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువజాము నుండే భక్తులు మంగళ హారతులతో స్వామివారి దేవాలయానికి చేరుకొని మంగళనీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యులు ధనుర్మాస వైభవాన్ని భక్తులకు తెలిపారు. మార్గశిర మాసంలో శ్రీ వెంకటేశ్వస్వామిని కొలిసిన వారికి తమ కోరికలు నెరవేరుతాయన్నారు. స్వామివారి అమ్మవారి అలంకరణను చూసి భక్తులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో ఆండాళ్ గోష్టి భక్తబృందం, వికాస తరంగిణి మహిళా భక్తులు, గోవిందమాల భక్త బృందం, పట్టణ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రామన్నపేట 132/33 కేవీ సబ్ స్టేషన్‌లో 33కేవీ లక్ష్మాపురం ఫీడర్ బ్రేకర్ రిపేర్ కావడంతో దానిని మార్చడం కోసం మంగళవారం తుమ్మలగూడెం, లక్ష్మాపురం సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు వ్యవసాయ విద్యుత్ సరఫరాను ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిలిపివేయడం జరుగుతుందని స్థానిక ఏఈ కోటేశ్వర్ సోమవారం తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

**ప్రజాపక్షం/నూతనకల్:** తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డిని మండల కేంద్రంలో సోమవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేసే వారికి తగిన సమయంలో గుర్తింపు లభిస్తుందన్నారు. సంఘం అధ్యక్షులు బూడిద మల్లయ్య, పెద్ద గౌడ్ బండపల్లి శ్రీనివాస్, సారకల్ల గౌడ్, మొగుళ్ళ శ్రీరాములు, రవి, సాగర్, వెంకన్న, దశరథ, వెంకన్న, లక్ష్మయ్య, లింగ య్య, లింగ స్వామి, నారాయణ, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి క్విజ్ పోటీలు



**ప్రజాపక్షం/తుంగతుర్తి:** విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి క్విజ్ పోటీలు దోహదపడుతాయని మాజీ ఎంపిపి గుండగాని కవితారాములు గౌడ్ అన్నారు. సోమవారం మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని డిఆర్ఆర్ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వారు క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12 పాఠశాలల నుండి పోటీలకు 12 టీంలు పాల్గొనగా మొదటి బహుమతి రూ. 3016లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొట్టిపర్తి, ద్వితీయ బహుమతి తెలంగాణ రెసిడెన్సియల్ పాఠశాల విద్యార్థులు రూ. 2016లు, తృతీయ బహుమతి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాల తుంగతుర్తి రూ. 1016లు గెలుపొందారని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన టీం సభ్యులను అభినందించారు. మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మాజీ సర్పంచ్ సాయిలు, నాయకులు సంతోష్, గుండగాని దుర్గయ్య, శ్రీనివాస్, వెంకన్న, రవి కుమార్, మల్లికార్జున్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీ అమలు చేయాలి

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాజీ ఎంపిపిలు తాటికొండ సీతయ్య, గుండగాని కవితరాములులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల హామీలు అమలు చేయాలని మహిళా సంఘాలు, బిఆర్ఎస్ మహిళ విభాగం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల మహిళలకు రూ. 2500లు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మీ పథకంలో తులం బంగారం, ఆసరా పింఛన్లు రూ. 4వేలు ఇవ్వాలన్నారు. ఈ పథకాలను అమలు చేస్తున్నట్లు అసెంబ్లీ



సమావేశాల్లో ప్రకటించాలని కోరారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల మహిళ విభాగం అధ్యక్షురాలు తునికి లక్ష్మీ, సోమలక్ష్మీ, రెగటి మంజుల, ఆకారపు మంజుల, బొంకూరి విమల, కలకొట్ల నరసమ్మ, ప్రేమలత, బొందమ్మ, ముత్తమ్మ పాల్గొన్నారు.

# గోశాల కూల్చివేతపై డిజిపి స్పందించాలి



**ప్రజాపక్షం/భువనగిరి:** ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలోని శ్రీ సారబుద్ధ సావిత్రమ్మ లక్ష్మారెడ్డి గోశాలను కూల్చివేసిన ఘటనపై వెంటనే డీజీపీ స్పందించాలని రామరాజ్యం వ్యవస్థాపకులు త్యాగరాజు బంటు వీర రాఘవరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం భువనగిరి పట్టణంలోని రహదారి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోశాల కూల్చివేత ఘటనపై యాదగిరి గుట్ట రూరల్ సీఐ కొండల రావు, ఆలేరు ఎస్సై రజినీ కర్ రెడ్డి ఏకపక్షంగా వ్యవరిస్తున్నారని ఆరోపించారు. దోశులను శిక్షించవలసిన పోలీసులు బాధితులను ప్రివెంట్ అరెస్టులు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వాలకు ప్రజలే ప్రభువులని ఆ విషయం పోలీసులు గుర్తుంచుకోవాలన్నారు. పోలీసుల తీరు మార్చుకోకపోతే సీఆర్పీసీ సెక్షన్ 43, నూతన చట్టం బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 40ని తామే ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రామరాజ్యం ఇందూరు బాధ్యులు సాయి నాథ్, నాయకులు జంపాల దశరథ, దయ్యాల సంపత్, పెరపు ఆనంద్, పాశికంటి సంపత్, కుందే గణేష్, లక్కాకుల రమేష్, పల్లె సత్యనారాయణ, కడగన్ శ్రీనివాస్, రాయపురం భాస్కర్, లక్కాకుల శ్రీరామ్, చెక్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్ పాలకమండలి సభ్యులుగా ఎంపి కిరణ్‌కుమార్‌రెడ్డి ఎన్నిక పట్ల హర్షం



**ప్రజాపక్షం/ రామన్నపేట:** కేంద్ర ప్రభుత్వం దేశంలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌లో పాలక మండలి సభ్యులుగా 24 మంది లోక్‌సభ సభ్యులను నియమించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని బీబీనగర్ ఎయిమ్స్ పాలకమండలి సభ్యులుగా కేంద్ర ప్రభుత్వం భువనగిరి ఎంపి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని ఎంపిక చేశారు. సోమవారం వెల్లంకి మాజీ ఎంపీటీసీ, మాజీ జిల్లా కార్యదర్శి తాటిపాముల శేఖర్‌గౌడ్ బీబీనగర్ ఎయిమ్స్ పాలకమండలి సభ్యులుగా ఎంపికైన ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. బీబీనగర్ ఎయిమ్స్‌లో 2019 నుంచి ఎంబీబీఎస్ కోర్సులు ప్రారంభమయ్యాయని, నేటి వరకు 5వ బ్యాచ్ ఎంబీబీఎస్ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఎయిమ్స్ అభివృద్ధికి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి ఎంతగానో కృషి చేస్తారని అన్నారు.




## బిజెపి నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** మండల మున్సిపాలిటీ పరిధిలో ముక్తాపూర్ బిజెపి నూతన కమిటీని ఎన్నుకున్నారు. సోమవారం ఆ పార్టీ టౌన్ అధ్యక్షుడు డబ్బికార్ సాయిష్ అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలలో ముఖ్య అతిథిగా జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మాధురి ఉపాధ్యక్షులు మాధవి భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా చేనేత కన్వీనర్ గంజి బసవలింగం, సీనియర్ నాయకులు రుద్ర చక్రపాణి, టౌన్ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్ హాజరయ్యారు. 146 బూత్ అధ్యక్షులుగా ఈడమోని అంజి యాదవ్, కార్యదర్శిగా కుక్కలి లింగస్వామి, 147 బూత్ అధ్యక్షులుగా దొరగాల నరసింహ, కార్యవర్గ సభ్యులుగా కుక్కలి శివ ప్రసాద్, గొలనుకొండ కృష్ణ, కారింగ్ శ్రీకాంత్, పొడుగు భాను, కొండమడుగు నరసింహ, గోలనకొండ శేఖర్‌లను ఎన్నుకున్నారు.

## ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడలో ఇండ్లు నిర్మించుకునే పేదలకు ఇసుక అందడం లేదని అధికారులు పేదలకు ఇసుకను అందుబాటులో ఉంచి అందించాలని ఆల్ ఇండియా బంజా రా సేవా సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బి.రతన్‌సింగ్‌నాయక్



అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతి పత్రం అందచేసి ఆయన మాట్లాడారు. ఆన్‌లైన్‌లో ఇసుక విక్రయ విధానం బంద్ అయి ఆరు నెలలు అయిందని, ఆఫ్‌లైన్‌లో కొందరు ఇసుకను ఎక్కువ ధరకు అమ్ముతున్నారని దీంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పేదలకు ఇసుక అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పిఎస్ నాయకులు సైదానాయక్ ఉన్నారు.

## కొప్పుల వేణారెడ్డి ప్రత్యేక పూజ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస మార్గాళి ప్రారంభం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పబ్లిక్ క్లబ్



కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ నాయుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి, నాయకులు నాగుల వాసు, రావుల రాంబాబు, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/తుంగతుర్తి:** తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్ జన్మదిన వేడుకలను సోమవారం మండల పార్టీ ఆధ్వ



ర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో భారీ కేక్ ఏర్పాటు చేసి కట్ చేసిన మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం నియోజకవర్గ నాయకులు తడకమల్ల రవికుమార్ ఆర్థిక సాయంతో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, మాజీ ఎంపిపి గుండగాని కవితరాములు గౌడ్, నాయకులు తునికి సాయిలు గౌడ్, కొండగడుపుల నాగయ్య, సంతోష్, శ్రీనివాస్, దుర్గయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్నారు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తు కార్మికులను ఇబ్బందులపాలు చేస్తుందని ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్‌కు వినతిపత్రం అందచేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందన్నారు. కేంద్రం వెంటనే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంసీపీఐయు, ఏఐటీయూసీ నాయకులు ధీరావత్ మోహన్‌నాయక్, వస్కుల సైదమ్మ, పోతుగంటి కాశీ, కిరణ్, భరత్, వీరయ్య, రవీందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

